

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

25 సెప్టెంబర్,2024 బుధవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### డబుల్ బెడ్ రూం ఇళ్లను

# కేటాయించాలి



**సూర్యాపేట –నవభూమి:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసిన డబుల్‌బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లను కేటాయించాలని డబుల్ బెడ్ రూం లబ్ధిదారుల కమిటీ అధ్యక్షుడు షేక్ నయీం డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద ఆందోళన చేపట్టి, మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాటరీ పద్ధతిలో అర్హులైన 804 మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించిందన్నారు. అయితే నేటికీ ఇళ్లను పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మూడు నెలల కిందట కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఇళ్ల పనులు జరుగుతున్నాయని త్వరలో పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే నేటికీ పనులు పూర్తిస్థాయిలో జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లు పంపిణీ చేయని పక్షంలో త్వరలో డబుల్ బెడ్ రూం ఇళ్లలోకి తాము ప్రవేశం చేస్తామన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో లబ్ధిదారులు ఎండీ.రఫీ, రాచకొండ ఉపేందర్, దుబ్బ సైదులు, మెగావత్ ర వినాయక్, ఎస్కే నసీర్‌బాబా, వెంకన్న, ఆశా, హుస్సేన్బీ, నీలమ్మ, భిక్షమమ్మ, హసీనా, శారద, రామిని, నాగమణి, నగేష్, నాగరాజు పాల్గొన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి. జిల్లా కేంద్రంలోని కుడకుడలోని ప్రభుత్వ భూమిలో, నేరేడుచర్ల మునిసిపాలిటీ పరిధిలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న పేదలకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్)మాసలైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, మాట్లాడారు. ఆరేళ్ల నుంచి నేరేడుచర్లలో 153, సూర్యాపేటలో 83 మంది పేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, కొంతమంది బీఆర్ఎస్ నాయకులు దాడులు చేయడంతో పాటు అక్రమ కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారినా గుడిసెవాసులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. అనంతరం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్‌కుమార్, గొడ్డలి నర్సయ్య, పేర్ల నాగయ్య, చంద్రకళ, రేణుక, జయమ్మ, ఎస్‌కె. హుసెన్, సయ్యద్, లింగయ్య, లక్ష్మీ, పావని, మరియమ్మ, సత్యమ్మ, రేష్మ, అంజయ్య, మోహన్ పాల్గొన్నారు.

# ఒన్‌గా తీర్చిదిద్దుదాం



### పొద్దున లేస్తే ప్రజలపాలన ప్రజా సమస్యలు

# పట్టించుకోరా

- విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలి
- రైతు భరోసా అమలు, అర్హులందరికీ రుణమాఫీ చేయాలి
- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి




**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 24:–** పొద్దున లేస్తే రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని గొప్పలు చెప్పుకునే ప్రజా ప్రతినిధులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టించుకోవడం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని పారిశుధ్యం లోపించి విష జ్వరాలు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరాల సోకి అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య దోపిడిని అరికట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో మొబైల్ వైద్య బృందాలను పంపించి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో సురక్షిత మంచినీరు అందించాలని, పంటలు ఎండిపోకుండా సాగునీరు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసే విధంగా కొత్తగా తీసుకొచ్చిన 4 కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకునే విధంగా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకువచ్చిన కొత్త చట్టాలు అమలు అయితే కార్మికుల హక్కులు హరించిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతన చట్టం అమలు అయ్యే విధంగా చూడాలన్నారు. రాష్ట్రంలో ఇంకా 30 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. ఆ ప్రక్రియను వెంటనే చేపట్టాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కొనసాగుతుందని రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఇవ్వకపోవడంతో రైతులు ప్రైవేట్ లో అప్పులను ఆశ్రయిస్తున్నారని, వెంటనే రైతుభరోసా ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు వృధాగా ఉన్నాయని వాటిని లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. మిర్యాలగూడ ప్రధాన డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని, దాని ఫలితంగా మురుగునీరు రోడ్లపై చేరి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని తక్షణమే డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అరులైన జర్నలిస్టులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, ఎండి అంజద్, లక్ష్మీనారాయణ, దయానంద్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నికలు





**గరిడేపల్లి నవభూమి** గరిడేపల్లి మండలం సోమవారం నాడు మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ రణబోతు రవీందర్ ఎన్నికల పరిశీలకులుగా నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులుగా బానావత్ నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా జిన్నా రెడ్డి వెంకట్ రెడ్డి ఉపాధ్యక్షులుగా తూము రేణుక బెగ్గలం కిషోర్ బాబు కోశాధికారిగా బూస వెంకటేశ్వర్లు గార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రభుత్వ విద్యా రంగం ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై ఉపన్యసించడం జరిగింది. ఈ సమావేశంలో ఆడిట్ కమిటీ కన్వీనర్ నల్లపు సాంబయ్య సీనియర్ నాయకులు కసిరెడ్డి బాల సైదిరెడ్డి చెన్నబోయిన కృష్ణయ్య చీకటి సైదులు రావుల రాంబాబు బసవ కోటేశ్వరరావు పిట్టా వీరస్వామి వెగ్గలం కిషోర్ బాబు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దాతలు ముందుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలి

## ఎంఈఓ బాలాజీనాయక్

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 24:-** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరి సహకారం చాలా అవసరమని మండల విద్యాధికారి ఎం బాలాజీనాయక్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం రాయినిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో దాతల సహకారంతో టై , షూ, బెల్టులు, మైక్ బహుకరణ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. 8 వేల రూపాయల టై, షూ, బెల్టులను కాకనూరి విజయకుమార్, 4500 రూపాయలతో మైక్ సెట్ ను ధూపాటి వెంకటేశ్వర్లు బహూకరించారు. ఈ సందర్భంగా వారిని సన్మానిస్తూ విద్యావంతులు మేధావులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాఘవేంద్ర ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు మందా రజిత, గ్రామ పెద్దలు పోలగాని శ్రీనివాస్, ఉపాధ్యాయులు నాగార్జునరెడ్డి, సీతారాం, వెంకటయ్య, విజయభాస్కర్, రాధా, కృష్ణ పాల్గొన్నారు.





## మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచి తెలంగాణలో నెంబర్

# ఒన్‌గా తీర్చిదిద్దుదాం

- ఎమ్మెల్యే బిఎల్ఆర్
- కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి
- సబ్ కలెక్టర్ అమిత్









**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 24:-** మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచే ప్రయత్నం చేయాలని, తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ ఒన్ గా తీర్చిదిద్దుదామని దానికి మీ అందరి సహకారం చాలా అవసరమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం మీటింగ్ హాలులో జరిగిన వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినదని ఆదాయం సమకూర్చుకుని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రజలు, అధికారులు, సిబ్బంది చేయుతాన్నివ్వలని కోరారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతీ సిబ్బంది విభాగాల వారీగా సమస్యలను తెలియజేస్తే మీ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ఈరోజు సబ్ కలెక్టర్ విచ్చేసారని అన్నారు. అలాగే మున్సిపాలిటీలో గతంలో జరిగిన తప్పిదాలను మరల పునరావృతం కాకుండా చాలా పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అలాగే మున్సిపల్ సిబ్బంది అందరూ నాయకుల కోసం కాకుండా ప్రజల కోసం పని చేయాలని ఆయన కోరారు. మున్సిపల్ ఉద్యోగం అనేది ఒక గొప్ప సామాజిక బాధ్యత కావున అలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి మీ సమస్యలు పరిష్కరిస్తాను ప్రజలకు మీరు సహకరించాలని అన్నారు. అలాగే అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ టీ5 కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ ఈ కార్యక్రమానికి మీ అందరి సహకారం అందించాలన్నారు. అలాగే రానున్న తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ ఉత్సవాలలో కూడా ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మున్సిపల్ సిబ్బంది పనిచేయాలని అన్నారు. అనంతరం మున్సిపల్ పారిశుధ్య, నీటిసరఫరా, వీధిదీపాల విభాగాల వారీగా తమ సమస్యలను తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ ఎం. అమిత్ నారాయణ మాట్లాడుతూ ఇప్పటివరకు మున్సిపల్ సిబ్బంది తెలిపిన ప్రతిఒక్క సమస్యను పరిగణనలోకి తీసుకున్నామనీ ఆయన తెలిపారు. అతి త్వరలోనే మున్సిపల్ కమిషనర్ ని సంప్రదించి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.. అలాగే మనం అందరం కలిసి మిర్యాలగూడ మున్సిపాలిటీనీ స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. సమావేశంలో తహసీల్దార్ ఎన్. హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్, డిఇఇ వెంకన్న, ఎఇ వినోద్, ఆర్ఓ జి. జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక సేవ..జీవితంలోభాగమైనప్పుడే సార్థకత

- కెఎన్ఎం డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ భీమార్జున్



**మిర్యాలగూడ -నవభూమి:** విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో పాల్గొనాలని, సామాజిక సేవ జీవితంలో భాగమైనప్పుడే మానవ జీవితం సార్థకమవుతుందని కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీ భీమార్జున రెడ్డి అన్నారు. జాతీయ సేవా పథకం దినోత్సవం (ఎన్ఎస్ఎస్ డే) సందర్భంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ సేవలో చురుకుగా పాల్గొని సామాజిక అవసరాలను తెలుసుకొని వాటికి అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలోని రుగ్మతలను తొలగించడంలో, మాదక ద్రవ్యాల నిర్మూలనలో తమవంతు కృషి చేసి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, సమసమాజ స్థాపనలో తమ వంతు పాత్రను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రవీందర్, శివకృష్ణ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం..సాగు లాభదాయకం

### జిల్లా హార్టికల్చర్, పట్టుపరిశ్రమ శాఖాధికారి సాయిబాబా

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 24:-** ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉందని నల్లగొండ జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖాధికారి వివిఎస్ సాయిబాబా అన్నారు. మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయం అవరణలోని రైతువేదికలో ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోటలపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ సబ్సిడీ ఉందని, అదేవిధంగా మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తారని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగును ఆషామాషీగా తీసుకోవద్దని, పంట వేసిన నాలుగేళ్ల అనంతరం దిగుబడి వస్తుందని సీనియర్ ఆగ్రోణమిస్ట్ సుబ్బారావు అన్నారు. నాలుగేళ్లలో అంతర పంటలు పండించుకోవచ్చని ఆయన తెలిపారు. దిగుబడి ప్రారంభమైన అనంతరం ఎకరాకు 10 నుండి 15 టన్నులు గెలలు వస్తాయని టన్ను 12,000 నుండి 15,000 రూపాయల వరకు ధర వస్తుందని, ఎకరాకు రూ.1.2లక్షల నుండి రూ 1.5లక్షల ఆదాయం వస్తుందని ఆయన తెలిపారు.మిర్యాలగూడ డివిజన్ హార్టికల్చర్ ఆఫీసర్ నసిమా, శ్యాంసుందర్ రెడ్డి, రవినాయక్, మురళి నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పతంజలి హెడ్ బి.యాదగిరి, జిల్లా మేనేజర్ రవీందర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్ రైతులు పాల్గొన్నారు.











# రాష్ట్రంలో సోయలేని పాలన సాగుతుంది

- పోలీసు శాఖ కేసులు పెట్టే పనితప్ప మరే శాఖ పని చేయట్లేదు
- జిల్లా మంత్రులిద్దరూ దద్దమ్మలు
- మాజీ మంత్రి జగదీష్ రెడ్డి







**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 24:-** ఉమ్మడి జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు కూడా దద్దమ్మ లాగా ఉన్నారని, కృష్ణ గోదావరి నీళ్ల విషయంలో ఇద్దరు మంత్రులకు అవగాహన లేదని, మంత్రుల నిర్లక్ష్యంతో నీళ్లన్నీ సముద్రం పాలై మన పంటలు ఎండిపోతున్నాయని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక టిఆర్ఎస్ కార్యాలయం లో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్రావు, తిప్పన విజయసింహరెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత తొమ్మిది నెలలుగా రాష్ట్రంతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో పరిపాలన పడకేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమనంలో నడుపుతున్నారని, కొత్తగా చేసింది ఏమీ లేకపోగా ఉన్న వ్యవస్థలను కూడా సరిగా నడపలేకపోతున్నారని ధ్వజమెత్తారు. విద్య, వైద్యం తోపాటు ప్రాజెక్టులకు నీళ్లు ఇవ్వలేకపోతున్నారని, ఉన్న వ్యవస్థలను నాశనం చేసి తెలంగాణ రాష్ట్రం అంటేనే భయపడేలా చేస్తున్నారని విమర్శించారు. ఉన్నవి కూలగొట్టడం తప్పా కొత్తవి నిర్మించే ఆలోచన, తెలివి ఈ ప్రభుత్వానికి లేదన్నారు. గత 60 ఏళ్లలో కాంగ్రెస్ పాలనలో ఉన్న పరిస్థితులే 9 నెలలో పునరావృతమవుతున్నాయన్నారు. ఖమ్మం జిల్లా మంత్రుల అత్యాశతోనే డిజైన్ డిశ్చార్జ్ కు మించి సాగర్ ఎడమ కాల్వకు నీరు విడుదల చేసిందని దీంతో రెండు చోట్ల గండి పడడం వాస్తవం కాదా అన్నారు. ఖమ్మంకు నీళ్లు తీసుకుపోవద్దనడం లేదని, మంత్రిగా ఉన్నప్పుడు ఖమ్మంతో పాటు మన జిల్లాకు కూడా నీళ్లు అందించానని గుర్తు చేశారు. హయాంలో సాగర్ కాలువకు గండి పడితే ఏడు రోజుల్లో పూర్తి చేశామన్నారు..కానీ ఇప్పుడు 20 రోజులైనా దిక్కు లేదని విమర్శించారు. జిల్లా మంత్రులకు అక్రమ సంపాదన, బ్లాక్ బ్లాక్మెయిలింగ్ తప్ప పరిపాలన మీద సోయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీఓ 33 వలన సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తంచేశారు.సుప్రీంకోర్టు లెంపకాయి వేసి అందరికి అవకాశం కల్పించాలని చెప్పిన.. నాలుగు రోజులైనా కౌన్సిలింగ్ ప్రారంభించలేదన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలలో చేరే విద్యార్థులకు అవకాశం కల్పిస్తారా లేదా అని చెప్పాలన్నారు. రాష్ట్రంలో అప్పుడే పోలీసు రాజ్యం మొదలైందన్నారు.వాళ్ల తప్పులపై ప్రశ్నించినా, సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.చివరికి మీడియా మీద కూడా కేసులు పెట్టి బెదిరిస్తున్నారని చెప్పారు.చట్టప్రకారమే పనిచేయాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు హుకుం జారీ చేస్తే తప్పుడు కేసులు పెడతామంటే ఊరుకోమన్నారు. అలా చేస్తే చిక్కున పడతారని, పక్క రాష్ట్రంలో ఏం జరుగుతున్నాయో అందరం చూస్తున్నారని పోలీసులను ఉద్దేశించి చెప్పారు. జిల్లా మంత్రి వెంకట్ రెడ్డి ఏమన్న పనిచేస్తుండంటే అది కేసులు పెట్టించడం తప్ప వేరే పని ఏమీ లేదన్నారు.జిల్లాలో కరువును, ఫ్లోరోసిస్ వ్యాధిని రూపుమాపినమన్నారురాష్ట్రంలో రైతులందరికీ రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, కుందూరు వీర కోటి రెడ్డి, నారాయణ రెడ్డి, బాలాజీ నాయక్, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, రవీంద్రనాయక్, బిక్షం పాల్గొన్నారు.

# పచ్చని చెట్ల మధ్య..'చెత్త' పని

**చౌటుప్పల్, -నవభూమి:** చెత్తను మీ ఇంటికొచ్చే స్వచ్ఛ ఆటోలో వేయండి...ప్లాస్టిక్ కవర్లలో మూటగట్టి తెచ్చి జాతీయ రహదారి పక్కన పడవేయకండి అని సూచిస్తున్నారు చౌటుప్పల్ పురపాలిక పర్యావరణ ఇంజినీర్ రేణుకుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పారిశుద్ధ్య సిబ్బంది. స్థానికంగా జాతీయ రహదారి పక్కన ఏపుగా పెరిగిన పచ్చటి చెట్ల మధ్య నిత్యం గుర్తు తెలియని వ్యక్తులు చెత్త మూటలను పడవేస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది వాటిని శుభ్రం చేసి వెళ్తున్నారు. వాళ్లు పడవేయడం..వీళ్లు ఊడ్చి శుభ్రం చేయడం.. కొంతకాలంగా ఇదే తంతు కొనసాగుతుంది. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో సోమవారం తెల్లవారుజామున ఇక్కడికి వచ్చి చీపుర్లతో శుభ్రం చేస్తున్న సమయంలోనే మోటార్ సైకిళ్లపై కొందరు పరిశ్రమల ఉద్యోగులు వచ్చి ప్లాస్టిక్ సంచుల్లో తెచ్చిన చెత్త మూటలను ఇక్కడ విసిరేసి పోతుండగా వారిని పారిశుద్ధ్య సిబ్బంది ఆపారు. ఇళ్ల నుంచి ప్లాస్టిక్ సంచుల్లో తెచ్చిన చెత్తను ఈ ప్రదేశంలో పడవేయడం వల్ల జాతీయ రహదారిపై ప్రయాణించేవారు చౌటుప్పల్లో శుభ్రత లేదని భావిస్తున్నారని, తమ శ్రమంతా వృథా అవుతున్నదని వారికి వివరించారు. వారిలో ఒకరు సమీపంలోని దుకాణానికి వెళ్లి పూలదండలు కొనుక్కొచ్చి చెత్త వేసినవారి మెడలో వేశారు. దయచేసి ఇకనుంచి చెత్తను ఇలా రోడ్డు పక్కన పడవేయొద్దని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. ఇక నుంచి ఇక్కడ ఎవరు చెత్త పడవేసినా వారిని గుర్తించి రూ.1000 జరిమానా విధిస్తామని ప్రకటించారు.






## రాజ్యాంగ నిర్మాత విగ్రహ ధ్వంసానికి పాల్పడిన వ్యక్తుల పై చర్యలు వెంటనే చేపట్టాలి

### సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి





**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 24** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారం స్థానిక నేతాజీ చౌరస్తా వద్ద భీమనపల్లి అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు మీసాల గణేష్ ఆధ్వర్యంలోవివిధ దళిత సంఘాల తో కలిసి అంబేద్కర్ విగ్రహ ధ్వంసానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు చేపట్టాలని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై దళిత సంఘాల నాయకులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా ,అణగారిన కులాల ఆరాధ్య దైవమైన అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హినమైన చర్యని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా నాలుగు రోజులైనా ఇంతవరకు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోకుండా ఉండడం సభబు కాదని వారు అన్నారు. అలాంటి వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో రాష్ట్రస్థాయి ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, సింగిల్ విండో చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాక వెంకటేష్ యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాము కుంట్ల బసవయ్య, నాయకులు కంచర్ల గణేష్, శాపాక బిక్షపతి, చిలువేరు బాల నరసింహ, మీసాల ప్రశాంత్, కొమ్ము చంటి,తరుణ్, కొమ్ము రాకేష్ ,పోతగల దానయ్య, కరగల్ల కుమార్ ,ఎడ్ల లింగస్వామి పోతగల శ్రీనివాస్ ,నల్ల నాగేష్, చెరుకు వెంకటేష్, పాముకుంట్ల దయాకర్, పెద్దల సుధాకర్ ,అఖిల్ ,చరణ్, తదితరులు ఉన్నారు.

## పోచంపల్లి (ఓల్డ్‌సిటీ) దుర్గా కమిటీ అధ్యక్షుడిగా అంకం సాయి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 24** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మంగళవారం లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో పాత ఓల్డ్ సిటీ లో గల వివిధ యువజన సంఘాలు , కాలనీవాసులు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓల్డ్ సిటీ దుర్గా వ్యవస్థాపక కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంకం సాయి. ఉపాధ్యక్షులుగా మిరియాల భాస్కర్, వంగూరి భానుచందర్, ప్రధాన కార్యదర్శి కట్కూరు లింగస్వామి, కోశాధికారి చెరుకు వెంకటేశం, సహాయ కార్యదర్శిగా చెరుకు శ్రీకాంత్, చెరల శ్రీకాంత్, శెట్టి మణి శంకర్, సహాయ కోశాధికారిగా తన్నీరు ధీరజ్, గౌరవ సలహాదారులుగా మోటరాజు ,అంకం వినోద్, కొయ్యడ శ్రీనివాస్ ,వంగూరి పాండు, గునిగంటి వెంకటేష్, చింతల ప్రకాష్ ,నక్క శేఖర్, డబ్బికారి శ్రీను ,చెక్క పోశాలు, కౌడి మల్లేష్ బత్తుల బాలాజీ ,సభ గాని శంకర్, వంగూరి క్రాంతి, పుప్పాల రవి, చేరాల సుధీర్, చే రాల కిరణ్ లను ఎన్నుకోవడం జరిగింది. గౌరవ సభ్యులుగా మోటి మహేష్, నక్క శ్రీనివాస్ ,దినముని రాజు, పొనమోని ధనంజయ, గోశిక కార్తీక్, వంగూరి శివ, శివకుమార్ ఎన్నుకున్నారు, సభ్యులుగా బోడ సత్యనారాయణ, అంకం నవీన్,, తంగెళ్ల బాలకృష్ణ,, కస్తూరి అనిల్ గంజి ఉపేందర్ , చేరాలనిఖిల్, అంకం నవీన్, రాకేష్, సతీష్, సురేష్, శీను, రాజులను ఎన్నుకున్నారు.

### గృహిణుల ఆకాంక్ష

# మేరకే పాలన



**మోత్కూరు/-నవభూమి:** ఇంటికి దీపం ఇల్లాలు అంటారు.. ఇంటిని తీర్చిదిద్దే వారి ఆకాంక్షల మేరకే సీఎం రేవంతరెడ్డి ఆదర్శవంతమైన, సంక్షేమ పాలన సాగిస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మోత్కూరు మండల పరిషత కార్యాలయంలో 31 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు నియోజకవర్గంలో రూ.5.28కోట్ల విలు వ కల్గిన కల్యాణలక్ష్మి చెక్కులు, రూ.98లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 10వేల మందికి ఎల్‌వోసీ ప్రొసీడింగ్స్ అందించామన్నారు. ఈ రోజు ఐదు మండలాల్లో 154 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. మండలంలో ఆరు వేల మంది రైతులకు రూ.45.75కోట్ల రుణమాఫీ చేశామన్నారు. మోత్కూరుకు త్వరలోనే 30 పడకల ఆస్పత్రి, ఐటీఐ, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు, జామచెట్లబావి-కొండాపురం రోడ్డు బీటీ చేయించడానికి కృషి చేస్తున్నానన్నారు. మోత్కూరు మునిసిపాలిటీలో సీసీరోడ్లు, మురుగు కాల్వల నిర్మాణానికి రూ.10కోట్లు మంజూరు చేయించానని, పనులు జరుగుతున్నాయని అన్నారు. మెయిన రోడ్డు విస్తరణ, రోడ్డుకు ఇరువైపులా మురుగు కాల్వల నిర్మాణానికి ప్రజలు సహకరించాలన్నారు. 'తొమ్మిదిన్నర నెలల సీఎం రేవంతరెడ్డి పాలన ఎలా ఉంది, నేను ఎమ్మెల్యే అయ్యాక మీ మండలంలో, మునిసిపాలిటీలో అభివృద్ధి పనులు ఎలా సాగుతున్నాయి' అని పలువురు మహిళలను ఆయన ప్రశ్నించగా పాలన బాగుందని, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. జామచెట్లబావి గ్రామానికి చెందిన బీసు యాకమ్మ ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఇవ్వడం లేదని, ఆసరా పింఛన్లు రూ.4వేలకు పెంచలేదని, ఇంకెప్పుడు అమలు చేస్తారని అడిగారు. దానికి ఆయన సమాధానం చెబుతూ గత ప్రభుత్వం రూ.8వేల కోట్ల అప్పు చేసిందని. వారి హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల డబ్బులు కూడా చెల్లించకుండా పెండింగ్ పెట్టగా తమ ప్రభుత్వం ఆ వ్యవహారాలు చక్కబెడుతూ ఎన్నికల వాగ్దానాలు అమలు చేసేందుకు కృషి చేస్తున్నందున కొంత ఆలస్యం జరుగుతోందన్నారు. త్వరలోనే అన్ని హామీలు అమలు చేసి తీరుతామన్నారు. పీహెచసీ డాక్టర్ హేమంత కుమార్‌ను ఆస్పత్రిలో అన్ని రకాల వ్యాక్సిన్లు, కుక్క, తేలు కాటు, కోతి కరిస్తే చికిత్సకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అని ప్రశ్నించగా ఆయన ఉన్నాయని చెప్పారు. మునిసిపల్ చైర్‌పర్సన గుర్రం కవితలక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన పేలపూడి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంపీడీవో ఎండి.నిరంజన, మునిసిపల్ కమిషనర్ సి.శ్రీకాంత, మునిసిపల్ వైస్‌చైర్మన బొల్లెపల్లి వెంకటయ్య ఉన్నారు. అడ్డగూడూరు మండల పరిషత కార్యాలయం ఆవరణంలో మండల తహశీల్దారు శేషగిరిరావు ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే సామేల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 39 మందికి అందజేశారు. అనంతరం మండలంలోని మానాయికుంటా, వెల్దేవి, జానకీపురం, గ్రా మాలకు చెందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన కొప్పుల నిరంజన రెడ్డి, తహశీల్దారు శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, మండల వ్యవసాయధికారి పాండురంగాచారి, విద్యుతశాఖ ఏడీఈ బాలు నాయక్, ఎంపీవో ప్రేమాలత, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటీకాల చిరంజీవి, చౌళ్లరామారం మాజీ సర్పంచ నిమ్మనగోటీ జోజి, బాలెంల విద్యసాగర్, వల్లంభట్ల రవి తదితరులు ఉన్నారు. బాధిత కుటుంబానికి పరామర్శ మోత్కూరు పద్మశాలి కాలనీకి చెందిన బండారి జంగయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 21న మృతి చెందాడు. స్థానిక ఎమ్మెల్యే సామేల్ సోమవారం మృతుని ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, బొల్లెపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు వంగాల సత్యనారాయణ, పైళ్ల సోమిరెడ్డి ఆయన వెంట ఉన్నారు.

## అర్హులైన వారందరికీ రుణమాఫీ చేయాలి

**నల్లగొండటౌన్, -నవభూమి:** అర్హులైన రైతులందరి కీ రుణమాఫీ చేయాలని పలువురు రైతులు డిమాండ్ చేశా రు. ప్రభుత్వం అమలు చేసిన రుణ మాఫీకీ అర్హతలు ఉన్నా అమలుకాకపోవడంతో నల్లగొండ మండలం పరిధిలోని నర్సింగ్‌భట్ల, పాతూరు, చెన్నుగూడెం గ్రామాలకు చెందిన రైతులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, 2016 నుంచి 2020 వరకు బకాయి ఉన్న రైతులందరికీ రుణమాఫీ అవుతుందని ప్రకటించినా అమలుకాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా, కొత్త నిబంధనలు తీసుకురావడంతో తమలాంటి నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఫలితం గా 30శాతం మంది రైతులకు రుణమాఫీ లబ్ధి చేకూరలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు ముక్కాముల యాదయ్య, దోటి అంజయ్య, బొల్లేపల్లి శంకర్‌గౌడ్, ఆవుల అంజయ్య, గడ్డగోట్టి నర్సింహ, నకిరేకంటి లింగస్వామి, రమేష్, సతీష్, యాదయ్య, చామకూరి పుల్లమ్మ, తిరుమల శంకరమ్మ, బొల్లేపల్లి కవిత, గునబోయిన అండాలు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ సత్తా చాటాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 24** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ సత్తా చాటాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు,మండలంలోని దంతూర గ్రామంలో మంగళవారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశంలో మోడీ అద్భుతమైన పాలనతో మూడోసారి అధికారం చేపట్టిన బిజెపి పార్టీ తెలంగాణలో అధికార పార్టీకి దీటుగా ఎంపీ సీట్లు సాధించిందని ఆయన తెలిపారు. ఇదే స్ఫూర్తితో కేంద్ర పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను అధిక సంఖ్యలో బిజెపి పార్టీ సభ్యులు నమోదు చేయడానికి పార్టీ కార్యకర్తలంతా ఐక్యతతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కువ స్థానాల్లో కైవసం చేసుకునే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సభ్యత్వ ఇంచార్జ్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ధనంజయ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, మండల అధ్యక్షులు గుండ్ల రాజు యాదవ్ ,ప్రధాన కార్యదర్శి బైర వెంకటేష్ ,ఉపాధ్యక్షులు సురివి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు మేకల చొక్కా రెడ్డి ,పల్లె కాడి బసవయ్య, మండల సభ్యత్వ ప్రముఖ మేకల రవీందర్, కొత్త నవీన్, బూత్ అధ్యక్షులు మాకోలు లింగస్వామి మండల నాయకులు భూపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాల అవగాహన సదస్సు

### కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ మండల సిఎస్ఎంవగ్గు సోమన్న

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 24( నవభూమి)** పెన్పహాడ్ మండల కేంద్రంలోని :బాల్య వివాహాలు నిర్మూలించి బాలికల హక్కులను కాపాడాలనిప్రభుత్వాలు కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్(ఎయిడ్) మండల కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ వగ్గు సోమన్న అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో బాల్య వివాహాల నిరోధక చట్టం-2006పై మహిళలకు అవగాహన కల్పించి మాట్లాడారు 2006 బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం18 సంవత్సరాలు నిండని అమ్మాయికి 21 సంవత్సరాలు నిండని వ్యక్తికి వివాహాలు జరిపినా, ప్రోత్సహించిన చట్టప్రకారం 2 సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారని తెలిపారు బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు అనంతరం మహిళలతో బాల్య వివాహ రహిత మండలంగా మార్చేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అజయ్ నాయక్ శ్రీనిధి మేనేజర్ జ్యోతి, ఎంఎస్ అధ్యక్షురాలు ఉట్కూరి మంజుల,కార్యదర్శి భూక్యా నాగమణి,కమిటి సభ్యురాలు ఉపేంద్ర, అకౌంటెంట్ స్వరూప, వివోయేలు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# వరద ధాటికి తారుమారు





**ఆత్మకూర్(ఎస్), -నవభూమి:** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు మండలంలో నూతనంగా నిర్మించిన తారు రోడ్లు దెబ్బతిన్నాయి. ఆత్మకూర్(ఎస్) నుంచి తుమ్మలపెన్‌పహాడ్ మధ్య నిర్మించిన నూతన తారురోడ్డు వరద తాకిడికి కోతకు గురయింది. రెండు గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు వద్ద దారి అంచు భాగంలో సుమారు ముప్పై మీటర్ల పొడవునా కంకర, తారు లేచిపోయింది. ఎదురుగా ఏదైనా వాహనం వస్తే ఇక్కడ కిందకు దిగలేని పరిస్థితి ఏర్పడింది. సంబంధిత గుత్తేదారు స్పందించి అంచు పొడవునా మట్టితో నింపి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. గండి ఏర్పడ్డ కూడలి-మక్తాకొత్తగూడెం బీటీరోడ్డు ఇదే మండలంలోని మక్తాకొత్తగూడెం-మోతె మండలం కూడలి వరకు నిర్మించిన బీటీరోడ్డు సైతం కల్వర్టు వద్ద తారులేచి గండి పడింది. ఇక్కడ రాకపోకలు సాగించేందుకు స్థానిక రైతులే శ్రమదానంతో కొంతమేర గండిని పూడ్చుకున్నారు. 'ఈ సమస్యలను ఆయా గుత్తేదారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతు చేయిస్తామ'ని పంచాయతీరాజ్ డీఈ గోపీ తెలిపారు.

# గొంతులు తడారి.. నిల్చొని నీరసించి

**సూర్యాపేట -నవభూమి:** జిల్లా ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం మండల స్థాయి నుంచి జిల్లా స్థాయిలో ప్రజావాణి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి అధికారులందరూ హాజరవుతుండటంతో సమస్యలు విన్నవించేందుకు ప్రజలు తహసీల్ కార్యాలయానికి, అక్కడ పరిష్కారం దొరకకుంటే కలెక్టరేట్‌కు వస్తున్నారు. సెలవుల తర్వాత సోమవారం కలెక్టరేట్లో ప్రజావాణి పునఃప్రారంభం కావడంతో ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఒక్కొక్కరి సమస్యలు వింటూ పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కుర్చీలున్నప్పటికీ వాటిని వేయకపోవడంతో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నా 3 గంటలకు అర్జీదారులు నిల్చొని నీరసించి పోయారు. మంచినీరూ దొరక్కపోవడంతో బయటకు వెళ్లి కొనుగోలు దప్పిక తీర్చుకున్నారు. 'మంచినీరు ఏర్పాటు చేశామని, అవి అయిపోవడాన్ని గమనించలేద'ని ఏవో సుదర్శన్‌రెడ్డి తెలిపారు. వచ్చే ప్రజలకు సరిపడా కుర్చీలు వేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



# పూడిక తీయరు.. మురుగు పారదు



**కోదాడ, -నవభూమి:** ఈ చిత్రంలో పొక్లెయిన్‌తో మురుగు కాల్వలో పూడుకుపోయిన మట్టిని తీస్తున్న ప్రాంతం కోదాడ పట్టణంలోనిది. ఈ కాల్వ నిర్మించి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్కసారి కూడా పూడిక తీయలేదు.ప్రధాన రహదారి వెంబడి ఉన్న ఈ మురుగు కాల్వ మీద స్లాబ్, బండలు వేయడంతో డ్రైనేజీ నిర్మించినప్పటి నుంచి మురుగు తొలగించక కాల్వ నాలుగు అడుగుల మేర మట్టితో నిండి పోయింది. వర్షపు నీరు పట్టకపోవడంతో రోడ్డు మీదకు వరద వచ్చింది. పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డు, బస్టాండ్ రోడ్డు, గుడిబండ, సూర్యాపేటకు వెళ్లే రోడ్డు.. ఇలా చాలా ప్రాంతాల్లో గతంలో మురుగు తొలగించని పరిస్థితి ఉంది. పురపాలక సిబ్బంది యుద్ధప్రాతిపదికన కాల్వల్లో పేరుకుపోయిన మట్టిని ఇప్పుడు తొలగిస్తున్నారు.పట్టణాల్లో మురుగు నీరు వెళ్లేందుకు రూ.కోట్లు ఖర్చు చేసి డ్రైనేజీలు నిర్మిస్తున్నారు. ప్రధాన రహదారుల వెంబడి నిర్మించిన డ్రైనేజీ కాల్వల మీద పెద్ద పెద్ద షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతర దుకాణాల వారు స్లాబ్ పోసి మురుగు తీసేందుకు వీలు లేకుండా చేస్తున్నారు. పురపాలక సిబ్బంది ప్రయత్నించినా వీలు కావట్లేదు. ఫలితంగా కాల్వల్లో భారీగా పూడిక చేరి నీరు వెళ్లలేని దుస్థితి. భారీ వర్షాలకు మురుగు కాల్వల్లో వరద పారక, రహదారుల మీదకు చేరి ఇళ్లలోకి నీరు వస్తోంది. ఇటీవల వచ్చిన వర్షాలకు పలు పట్టణాల్లోని ఇళ్లలోకి, సెల్లార్లకు వరద రావడానికి డ్రైనేజీలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.అన్ని చోట్లా ఇదే పరిస్థితి..ఈ సమస్య కోదాడ పట్టణానికే పరిమితం కాదు. సూర్యాపేట, నల్గొండ, భువనగిరి, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, నకిరేకల్ ఇలా ప్రధానమైన పురపాలకల్లో ప్రధాన రహదారుల వెంబడి ఉన్న డ్రైనేజీ కాల్వలు పూడుకుపోయి ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి డ్రైనేజీ నిర్మాణాలపై వేసిన స్లాబ్‌లను తొలగించి కాల్వలను శుభ్రం చేస్తేనే వరద నీరు సజావుగా వెళ్లి పట్టణాలు మునిగే పరిస్థితి ఉండదని పట్టణ వాసులు కోరుతున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది డ్రైనేజీ కాల్వలపై నిర్మాణాలు లేని చోట మాత్రమే మురుగును తొలగిస్తున్నారు. డ్రైనేజీ ఆక్రమణల చోట మురుగు తీయకపోవడంతో దోమల వ్యాప్తితో పాటు, దుర్వాసన, వర్షాల సమయంలో వరదలకు కారణమవుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.క్షేత్రస్థాయిలో ఆక్రమణలను తొలగించి, పూడిక తీసి మురుగు, వర్షపు నీరు రహదారుల మీదకు రాకుండా చర్యలు తీసుకుంటామని కోదాడ పుర కమిషనర్ రమాదేవి తెలిపారు.

# వసతి గృహంలో విద్యార్థినిపై కుక్క దాడి

**భువనగిరి -నవభూమి:** భువనగిరి ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. వసతి గృహంలో ఒక విద్యార్థినిపై ఓ వీధి కుక్క తీవ్రంగా దాడి చేసి గాయపరిచిందని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నా వసతిగృహం వార్డెన్ ఏ మాత్రం పట్టించుకోవడంలేదని, నిర్లక్ష్యం వహిస్తున్నారని కూడా ఆరోపించారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.బాలసదన్‌ను సందర్శించిన జడ్జి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనలమేరకు, సంస్థ ఇంచార్జి కార్యదర్శి, భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి. మాధవిలత పట్టణంలోని బాలసదన్ సందర్శించారు.